ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** బిహార్ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన NDA కూటమి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై దృష్టి సారించింది.

**2.** ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈరోజు హైదరాబాద్ రానున్నారు.

**3.** భారత్, బహ్రెయిన్ మధ్య దీర్ఘకాలిక , బహుముఖ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి రెండు దేశాల విదేశాంగ మంత్రులు సంప్రదింపులు జరిపారు.

**4.** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ గ్రేటర్ నోయిడాలో ఈరోజు ప్రారంభమవుతాయి.

**BIHAR-GOVT-FORMATION**

బీహార్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత, NDA రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై దృష్టి సారించింది. కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాస్వాన్, హిందుస్తానీ అవామ్ మోర్చా అధ్యక్షుడు సంతోష్ సుమన్, NDAకి చెందిన పలువురు నాయకులు నిన్న పాట్నాలో జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను కలిశారు. ఈ సమావేశంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి అనధికారిక చర్చలు జరిగాయి.

JDU కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్ కూడా నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో బిజెపి సీనియర్ నాయకుడు , కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక చర్చలు జరిగాయని సమాచారం.

రాష్ట్ర మంత్రివర్గం చివరి సమావేశం రేపు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేస్తారని భావిస్తున్నారు. మరోవైపు , JD(U) కొత్తగా ఎన్నికైన 85 మంది ఎమ్మెల్యేలను పాట్నాకు పిలిపించింది. రేపు, జెడి(యు) శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. పార్టీ అధ్యక్షుడు నితీష్ కుమార్ ను ఈ సమావేశంలో శాసనసభా పక్ష నాయకుడిగా ఎన్నిక చేస్తారని భావిస్తున్నారు. ఎన్డీఏలోని ఐదు భాగస్వామ్య పార్టీలు వేర్వేరు సమావేశాలు నిర్వహించి, శాసనసభా పక్ష నాయకులను ఎన్నుకుంటాయి. ఆ తర్వాత ఉమ్మడి సమావేశం నిర్వహించి ఎన్డీఏ నాయకుడిని ఎంపిక చేస్తారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) శాసనసభా పక్ష సమావేశం నిన్న జరిగింది. ఇందులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజు తివారీ శాసనసభా పక్ష నాయకుడిగా ఎన్నికయ్యారు. హిందూస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా శాసనసభా పక్షాల సమావేశాలు ఈరోజు జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఎన్నికలలో రాష్ట్రీయ జనతాదళ్ పరాజయం పొందిన తర్వాత పార్టీలోని అంతర్గత విభేదాలు తీవ్రమయ్యాయి.

NSD

**SHAH NZC MEETING**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత న ఉత్తర జోనల్ కౌన్సిల్ సమావేశం రేపు హర్యానాలోని ఫరీదాబాద్‌లో జరుగుతుంది. పంజాబ్ , హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు , ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, లడాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్లు , తదితరులు ఈ సమావేశంలో పాల్గొం టారు. ఈ 32వ ఉత్తర జోనల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం , నీటి పంపిణీ సమస్యలు, అభివృద్ధి పనులు చర్చి స్తారు. ప్రధానమంత్రి నరేంద్రమో ది నాయకత్వంలో జోనల్ కౌన్సిల్ కీలక పాత్ర పోషించిందని అధికారులు పేర్కొన్నారు. దేశంలోని 21 శాతం భూమి ,

జనాభాలో 13 శాతం, 35 శాతం కంటే ఎక్కువ ఆహార ధాన్యాలు ఉత్తర జోనల్ ప్రాంతంలోనే ఉత్పత్తి అవుతున్నాయని వారు తెలిపారు.

NSD

**VICE PRESIDENT**

ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈ సాయంత్రం హైదారాబాద్ కు రానున్నారు. బాధ్యతలు చేపట్టాక మొదటిసారి రాష్ట్రానికి వస్తున్న ఉప రాష్ట్రపతికి రాష్ట్ర యంత్రాంగం పెద్ద ఎత్తున స్వాగతం పలకనుంది. ఢిల్లీ నుంచి ఉప రాష్ట్రపతి మొదట హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనకు లాంఛనంగా స్వాగతం పలకనున్నారు. అనంతరం నగర శివారులలో ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ వేడుకల్లో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు.

MSL

## NATIONAL PRESS DAY

ఈరోజు జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సమాజ నిర్మాణంలో జర్నలిజం, పత్రికల స్వేచ్ఛాయుత , బాధ్యతాయుతమైన పాత్ర కు గుర్తుగా ఏటా నవంబరు 16న జాతీయ పత్రికా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1966లో ఇదే రోజున ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యకలాపాలను ప్రారంభించింది. పెరుగుతున్న తప్పుడు సమాచారం మధ్య పత్రిక ల విశ్వసనీయతను కాపాడటంపై ఈ దినోత్సవం దృష్టి పెడుతుంది. ఖచ్చితమైన, నైతిక నివేదికల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తుంది. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పత్రికా రంగం పోషించే కీలక పాత్రను జాతీయ పత్రికా దినోత్సవం గుర్తు చేస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థాపించినప్పటి నుండి పత్రికా స్వేచ్ఛను నిలబెట్టడానికి , పాత్రికేయ ప్రమాణాలను కాపాడడానికి, మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి కృషి చేస్తోంది . ఈ దినోత్సవం పత్రికా రంగ విజయాలను జరుపుకోవడమే కాకుండా , మరింత సమాచారం ,

పారదర్శక సమాజాన్ని నిర్మించడంలో దాని బాధ్యతను బలోపేతం చేస్తుంది . జర్నలిజం భవిష్యత్తు బలంగా, స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా ఉండేలా చూస్తుంది.

NSD

## GUPTA-PRESS DAY

ఈరోజు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర , నిర్భయమైన, వాస్తవ ఆధారిత జర్నలిజం బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తుందని రేఖాగుప్తా సామాజిక మాధ్యమ పోస్టులో అభిప్రాయపడ్డారు. సమాజ వాస్తవిక స్వరాన్ని ముందుకు తీసుకురావడంలో , ప్రజల మనోభావాలను ప్రతిబింబించడంలో, పరిపాలనను జవాబుదారీగా ఉంచడంలో మీడియా పాత్ర స్ఫూర్తిదాయకమైనదని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని కల్పించడంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందని ఢిల్లీ ముఖ్యమంత్రి వివరించారు.

NSD

**JAISHANKAR-BAHRAIN**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ బహ్రెయిన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్దుల్ లతీఫ్ బిన్ రషీద్ అల్జయానీతో సంభాషించారు. ఈ విషయాన్ని ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో డాక్టర్ జైశంకర్ వెల్లడించారు. ఈ ఇద్దరు నాయకులు తమ టెలిఫోన్ సంభాషణలో భారత్ , బహ్రెయిన్ దేశాల మధ్య దీర్ఘకాలిక, బహుముఖ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గాలను చర్చించినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రాంతీయ , ప్రపంచ పరిణామాలపై కూడా వారు అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారని జైశంకర్ తెలిపారు.

NSD

**IAF**

ఈరోజు నుండి ఫ్రాన్స్ లో జరిగే 8వ ద్వైపాక్షిక వైమానిక విన్యాసం - గరుడ 25లో భారత వైమానిక దళం పాల్గొంటుంది. ఈనెల 27 వరకు ఫ్రెంచ్ వైమానిక , అంతరిక్ష దళం ( FASF)తో కలిసి భారత వైమానిక దళం ఈ విన్యాసాలను నిర్వహిస్తుంది. వాస్తవిక కార్యాచరణ వాతావరణంలో వ్యూహాలు , విధానాలను మెరుగుపరచడం ఈ విన్యాసాల లక్ష్యమని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది వృత్తిపరమైన పరస్పర చర్య , కార్యాచరణ విజ్ఞాన మార్పిడి , రెండు వైమానిక దళాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి కూడా అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ వివరించింది. ఈ విన్యాసాల సమయంలో , భారత వైమానిక దళానికి చెందిన Su-30MKI విమానం ఫ్రెంచ్ మల్టీరోల్ ఫైటర్‌లతో పాటు సంక్లిష్టమైన అనుకరణ వైమానిక పోరాట విన్యాసాలలో పాల్గొంటుంది. ఆకాశంలో యుద్ధ విన్యాసాలు, రక్షణ, ఉమ్మడి యుద్ధ కార్యకలాపాలపై దృష్టి సారిస్తుంది.

NSD

**SHAH-SARABHA DEATH ANNIVERSARY**

ఈరోజు స్వాతంత్ర్య సమరయోధుడు కర్తార్ సింగ్ సారభా వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. కర్తార్ సింగ్ సారభా భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో మంత్రి పేర్కొన్నారు. గదర్ పార్టీ ద్వారా, విదేశాల్లోని భారతీయులు దేశ స్వేచ్ఛ కోసం పనిచేయడానికి కర్తార్ సింగ్ ప్రేరణ ఇచ్చారని అమిత్ షా తెలిపారు. కర్తార్ సింగ్ సారభా త్యాగం స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసిందని పేర్కొన్నారు. కర్తార్ సింగ్ జీవితం ప్రతి దేశభక్తుడిని భక్తితో మాతృభూమికి సేవ చేయడానికి ప్రేరేపిస్తూనే ఉంటుందని మంత్రి వివరించారు.

NSD

**JITENDRA SINGH JAMMU**

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ 924 కోట్ల 33 లక్షల రూపాయల విలువైన కొత్త ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు . ఉధంపూర్-కతువా-దోడ లోక్‌సభ నియోజకవర్గానికి 86 కోట్ల 77 లక్షల రూపాయల విలువైన పూర్తయిన ప్రాజెక్టులను వర్చువల్ గా ప్రారంభించారు. ఉధంపూర్‌లోని చన్నీ మోర్ నుండి లోయర్ సొంథాన్ రోడ్డుకు 7

కోట్ల 99 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభోత్సవాన్ని మంత్రి అక్కడికక్కడే చేశారని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి తెలిపారు. జమ్మూ కాశ్మీర్ కోసం కేంద్ర ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ప్రాజెక్టులలో 60 శాతానికి పైగా ఈ నియోజకవర్గం లోనే జరుగుతాయి. గ్రామీణ రహదారి అభివృద్ధిలో భారతదేశంలోని మొదటి మూడు జిల్లాల్లో ఉధంపూర్ ఉంది. గతంలో అనుసంధానం కాని గ్రామాలలో అనుసంధానాన్ని మెరుగుపరచడం , గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ఈ ప్రాజెక్టుల లక్ష్యం.

NSD

**TEST CRICKET**

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో భారత్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు 7 వికెట్ల నష్టానికి 93 పరుగుల స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన దక్షిణాఫ్రికా జట్టు 53.5 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. భారత్ ముందు 124 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బవుమా 55 పరుగులతో నాటౌట్ గా నిలవగా, మిగతా బ్యాట్స్ మెన్ విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు తీసుకున్నారు. కుల్‌దీప్, సిరాజ్ తలో రెండు , బుమ్రా, అక్షర్ పటేల్ చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం 124 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ కడపటి వార్తలందే సమయానికి 2 వికెట్ల నష్టానికి 25 పరుగులతో ఆడుతోంది.

NSD

**WORLD BOXING**

ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ గ్రేటర్ నోయిడాలో ఈరోజు ప్రారంభమవుతాయి. ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయి. గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ పోటీలను నిర్వహిస్తారు. ఈ పోటీల్లో 18 దేశాల నుండి 130 మంది బాక్సర్లు పాల్గొంటారు. 20 విభాగాలలో ప్రతి విభాగంలోనూ 8 మంది ఉత్తమ బాక్సర్లు పోటీ పడతారు.

భారతదేశం మొత్తం 20 విభాగాలలో పోటీ పడుతోంది. ఆతిథ్య జట్టైన భారతదేశం మీనాక్షి ,

నిఖత్ జరీన్, జైస్మిన్, సవీటీ బూరా మొదలైన ప్రపంచ ఛాంపియన్‌లను పోటీకి దింపుతోంది.

-NSD

**SKS NP-I 15.11.2025**

**SHAH NZC MEETING**

Union Home Minister Amit Shah will chair a meeting of the Northern Zonal Council (NZC) that will be held on Monday in Faridabad, Haryana. Chief ministers of Punjab, Haryana and Himachal Pradesh, lieutenant governors of Delhi, Jammu and Kashmir and Ladakh, and the administrator of Chandigarh, among others, are likely to participate in the meeting. Officials today said, coordination among the state governments, water sharing issues and development work are expected to be discussed in the 32nd NZC meeting. The meeting bears significance as it will be held days after a 'white-collar' terror module was busted following the recovery of a huge amount of explosives in Faridabad in a coordinated operation by multiple state and central agencies.

On the NZC meeting, officials said, the role of zonal councils has changed from an advisory nature to action platforms under Prime Minister Narendra Modi's leadership. The Northern Zonal Council has an important role from the point of view of development and security of the country, with 21 per cent of the country's land and 13 per cent of the population, more than 35 per cent of the food grains are produced in the northern region, they said.

<>**NET/0007 HRS SHUKLA MP-I**
**16.11.2025**

**GUPTA-PRESS DAY**

Delhi Chief Minister Rekha Gupta extended her greetings to journalists on the occasion of National Press Day today. In a social media post, Mrs Gupta emphasised that independent, fearless, and fact-based journalism forms the foundation of a strong democracy. She noted that the media's role in bringing forth the true voice of society, reflecting public sentiments, and holding governance and administration accountable has been both significant and inspiring. Delhi CM further highlighted that

journalism plays a vital role in awakening, empowering, and uniting the public consciousness.

**SAKLEN/0713**

**TRIPTI::HARITA DP-I 16.11.2025**

**REV.JITENDRA SINGH JAMMU**

Union Minister Dr. Jitendra Singh has laid the foundation stone for new PMGSY road projects worth over 924 crore rupees and inaugurated nearly 87 crore rupees' worth of completed works for the Udhampur–Kathua–Doda Lok Sabha constituency. The events were held in virtual mode, while the Minister inaugurated the Channi Morh to Lower Sounthan road in Udhampur on the ground.

Our correspondent reports, Udhampur continues to rank among the top three districts in the country for rural road development. The new projects are aimed at improving connectivity in previously unconnected villages and strengthening rural infrastructure across the region.

**<><> N. Gulshan Raina, Jammu, MAIL, 1125**

**SHUKLA MP-I**

**16.11.2025**

**SHAH-SARABHA DEATH ANNIVERSARY**

Union Home Minister Amit Shah paid tribute to freedom fighter Kartar Singh Sarabha on the occasion of his death anniversary today. In a social media post, he stated that Kartar Singh Sarabha had dedicated his life to the cause of India's independence. Home Minister noted that through the Ghadar Party, he inspired Indians abroad to work for the nation's freedom. Mr Shah added that Kartar Singh Sarabha's sacrifice further strengthened the freedom movement. The Minister said that his life will continue to inspire every patriot to serve the motherland with devotion.

**SAKLEN/0748**

**TRIPTI : HARITA DP-I 16.11.2025**

**J&K IED**

In Jammu and Kashmir, the security forces recovered an Improvised Explosive Device (IED) in frontier district Rajouri on Saturday, and later destroyed it in a controlled explosion. Our Correspondent reports that a house was partially damaged in the explosion which was carried out in Upper Bangai village of Thanna Mandi sub-division of the district. According to officials, a security patrol found the IED near the house, and called in the bomb disposal squad which decided to conduct a controlled explosion.

**<><>N. Gulshan Raina, Jammu, MAIL, 1025**

**SHUKLA MP-I 16.11.2025**
**JAISHANKAR-BAHRAIN**

External Affairs Minister Dr S Jaishankar spoke with Bahrain's Foreign Affairs Minister Dr Abdullatif bin Rashid Alzayani. In a social media post, Dr Jaishankar said that the two leaders, during their telephonic conversation, discussed ways to further strengthen the longstanding and multifaceted partnership between India and Bahrain. He added that they also exchanged views on current regional and global developments.

**SAKLEN/0735**

**TRIPTI DP-II 16.11.2025**
**FUR REV. CRICKET - IND vs SA**

In Men's Cricket, chasing the target of 124 runs set by South Africa, India were ________ for ________ in their second innings of first Test at Eden Gardens, Kolkata, when reports last came in.

Earlier, the visitors were bowled out for 153 after resuming their second innings at overnight score of 93 for 7.

The Eden Gardens pitch proved challenging for the batters in the first of the two match series. For visitors, Temba Bavuma at unbeaten 55 is the only one to make a significant contribution.

Indian skipper Shubman Gill suffered a neck injury during yesterday's play. He was taken to the hospital for evaluation. Tthe team management said, Gill has been ruled out for the rest of the match as he has to remain under observation. In Gill's absence, his deputy Rishabh Pant captained the side.

Yesterday, India was dismissed for 189 in their first innings. After electing to bat first, South Africa was bowled out for 159 in their opening innings.

**MAYUR/NET/1146**